LONGEST LIVING NEWSPAPER IN TELUGU JOURNALISM
Visit Internet Edition @ www.zaminryot.com "e-mail : editor@zaminryot.com"

# జమీన్ రైతు

D.R. UTTHAMA DAYS INN
డి.ఆర్. ఉత్తమలో విందుల పసందు
♦ ప్రతిరోజూ ఉదయం బ్రేక్‌ఫాస్ట్ (7.00 గం. నుండి 10.30 గం. వరకు) మధ్యాహ్నం వెజిటేరియన్ మరియు నాన్ వెజిటేరియన్ థాళి (Express Lunch) (12.30 గం. నుండి 3.30 గం. వరకు)
♦ ప్రతిరోజూ వెజ్, నాన్‌వెజ్ ఐటమ్స్‌తో బఫే డిన్నర్ మరియు లంచ్.
♦ రాత్రి 11.30 గంటల తర్వాత మిడ్‌నైట్ బిర్యానీ, Paya with Appam, Mutton Curry with Dosa, Chicken Curry with Dosa సాఫ్ట్‌డ్రింక్స్ మరియు ఐస్‌క్రీమ్స్ టేబుల్‌ను ముందుగానే రిజర్వ్ చేసుకోండి.
Phones : 317777 - 10 Lines

స్థాపకుడు : నెల్లూరు వెంకట్రామానాయుడు | సంపుటి : 72 | సంచిక : 38 | 14.9.2001 | శుక్రవారం | 14 పేజీలు | విడిప్రతి : రూ.2.00లు | జీవప్రదాత : నెల్లూరు శ్రీరామమూర్తి

# బందిపోట్ల బందిఖానాలో చంద్రబాబు!

రాష్ట్ర ప్రభుత్వంపై వస్తున్న ఆరోపణలకు కాని, రాష్ట్రంలో జరుగుతున్న సంగతులకు కాని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పందిస్తున్న తీరు చూస్తుంటే ఆశ్చర్యం కలుగుతున్నది. ఎవరు ఎన్ని విమర్శలు చేసినా, ఎంత తీవ్రమైన ఆరోపణలు చేసినా, ఎన్ని కోర్టులు ఆక్షేపణలు తెల్పినా తనకు ఎంత మాత్రం పట్టనట్లు, తాను వాటన్నిటికీ అతీతుడైనట్లు వ్యవహరిస్తున్నాడు ముఖ్యమంత్రి.

ఒకటి కాదు, రెండు కాదు, మూడు కూడా కాదు; పదుల సంఖ్యలో ఆరోపణలు వస్తున్నాయి ప్రభుత్వంపైన. ప్రైవేట్ విద్యుత్ ప్రాజెక్టుల విషయంలో అధికారుల చేత బలవంతంగా సంతకాలు చేయించడం, అది కూడా ఢిల్లీకి పిలిపించి మరీ తొందర పెట్టడం విమర్శలకు దారి తీసింది. ఏదో స్వప్రయోజనం వుండబట్టే ముఖ్యమంత్రి వీటి పట్ల ఇంత శ్రద్ధ చూపాడన్న ఆరోపణ వచ్చింది. పత్రికలు కథలు కథలుగా వార్తలు వ్రాశాయి; ప్రతిపక్ష నేతలు వ్యాఖ్యలు చేశారు. కాని వాటిపై కనీస పాటి వివరణ కూడా ఇవ్వ లేదు ముఖ్యమంత్రి.

ఏలేరు భూకుంభకోణంపై సుప్రీం కోర్టు తీర్పును ప్రక్కదారి పట్టించడం మరీ విచిత్రమైన విషయం. జస్టిస్ సోమశేఖర కమిషన్ దర్యాప్తును కొనసాగించమని సుప్రీంకోర్టు స్పష్టంగా ఆదేశిస్తే - ఆ తీర్పు రాగానే ఆ కమిషన్‌ను రద్దు చేసిపారేశాడు చంద్రబాబు. ఇది అన్యాయం అక్రమం అని కాంగ్రెస్, కమ్యూనిస్టు నేతలు వీధులలో నిలబడి మరీ కేకలు పెడుతున్నారు. వారి ఆవేదన అరణ్య రోదన అవుతున్నది. 100కోట్ల రూపాయల ప్రభుత్వ సొమ్ము దుర్వినియోగం అయిన సంఘటన ఇది. దాని పట్ల ముఖ్యమంత్రి మౌనం వహించడం అంటే అర్థం ఏమిటి?

వీటన్నిటికంటే తీవ్రమైనది - కృషి బ్యాంక్ దోపిడీ. హైదరాబాద్‌లో అర్బన్ బ్యాంకుల పేరిట దగాకోరు సంస్థలు తెరిచి పలువురు అధికార పార్టీ నేతలు, వారి అనుచరులు కొన్ని వందల కోట్ల రూపాయల ప్రజల సొమ్ము స్వాహా చేశారు, చేస్తున్నారు. వాటిలో కృషి బ్యాంక్ అగ్రతాంబూలం పొందింది. దీని స్థాపకుడు కె.వెంకటేశ్వరరావు ఒక తెలుగుదేశం నేతకు సన్నిహితుడని వదంతి. ఆయన జనం నెత్తిన టోపీ పెట్టి పరారీ అయ్యి నెల రోజులకు పైగా గడిచింది. బ్యాంక్ దివాలా వార్త వెలికి రాగానే స్థానిక క్రైం బ్రాంచ్ పోలీసులు విచారణ చేపట్టారు. కాని వారి చేతులు కట్టి పడవేస్తూ, సిబిసిఐడి విచారణకు ఆదేశం ఇచ్చాడు ముఖ్యమంత్రి. సిబిసిఐడి అంటే తెలుసు కదా - నేరాలు కప్పి పెట్టడానికి ప్రభుత్వం నియమించిన ప్రత్యేక విభాగం. ముఖ్యమంత్రి కనుసన్నలలో మెలిగే వెన్నెముకలేని ఐపిఎస్ అధికారులను ఎంపిక చేసి మరీ ఈ విభాగంలో నింపడం గత ఆరేళ్లుగా సాంప్రదాయం అయిపోయింది. నరసారావుపేట బాంబు పేలుళ్ల నుంచి, కనకదుర్గమ్మ నగల దోపిడీ నుంచి అధికార పార్టీ సంబంధీకుల ప్రమేయం వున్న ప్రతి నేరంలోనూ సిబిసిఐడి దర్యాప్తు ఆదేశించడం, వాటికి శాశ్వతంగా సమాధి కట్టడం అలవాటు. కృషి బ్యాంక్ విషయంలోనూ ఇదే తప్పుడు త్రోవ తొక్కాడు ముఖ్యమంత్రి. నెలరోజులు గడిచిన తర్వాత కూడా ఆ విభాగం అధికారులు కనీస పాటి దర్యాప్తు చేపట్టలేదు; కీలక నిందితులను ఎవరినీ అరెస్ట్ చేయలేదు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జోక్యం చేసుకొని, హెచ్చరిక చేసినా సిబిసిఐడి అధికారులు పట్టించుకోలేదు. ముఖ్యమంత్రి మద్దతు వారికి వున్నప్పుడు ప్రధాన కార్యదర్శి ఏమి చేయగలడు వారిని?

ఐపిఎస్ అధికారులకు నకిలీ నక్సలైట్లతో సంబంధాలు, మధ్యస్థాల పేరిట వారు చేసిన దోపిడీలు, కత్తుల సమ్మయ్య వ్యవహారం తదితర సంఘటనలలోనూ చంద్రబాబు ధోరణి ఇదే రీతిలో వుంది. దొంగలను, దోపిడీదారులను రక్షించడం తన కర్తవ్యం అన్నట్లు వ్యవహరిస్తున్నారు ఆయన.

కొరవ 6-B పేజీలో



అల్లకల్లోలమైన అమెరికా : నింగిలో నిప్పులు చిమ్ముతున్న న్యూయార్క్‌లోని వరల్డ్ ట్రేడ్ సెంటర్ భవన సముదాయం.

(వివరాలు 2వ పేజీలో)

## మన ఎమ్పీలు ఏమి చేస్తున్నారు?

రాష్ట్ర ప్రభుత్వం ఎంత అరిచి గీ పెట్టినా కేంద్రం నుంచి చిల్లి గవ్వ సహాయం అందడం లేదు. చంద్రబాబు ప్రధానితో ఇప్పటికి పది సార్లు మాట్లాడి వుంటాడు ఈ విషయం. ఆయన మాట్లాడుతున్నాడో లేదో కాని, టెలిఫోన్ సంభాషణలు చేసినట్లు మాత్రం పదే పదే పత్రికలలో వార్తలు వస్తున్నాయి. అయినా కేంద్ర మంత్రులు రాష్ట్రంపట్ల కరుణ చూపడం లేదు. అసలు ఆంధ్ర ప్రదేశ్‌లో కరవు లేదు పొమ్మన్నారు వారు. కరవు, వరదల పేరుతో రాష్ట్ర ప్రభుత్వం అభూత కల్పనలు సృష్టించి, తమ నుంచి పెద్ద మొత్తంలో నిధులు రాబట్టి, ఇతర కార్యక్రమాలకు మళ్లిస్తున్నదని కేంద్ర అధికారుల అనుమానం. గతంలో చాలా సార్లు ఇట్లా జరగడం వల్ల ఇప్పుడు కూడా అదే నమ్మకం కల్గుతున్నది వారికి అందువల్లనే రాష్ట్ర ప్రభుత్వ నివేదికలకు విలువ ఇవ్వడం లేదు.

ఢిల్లీలో తెలుగు దేశానికి 29మంది లోక్‌సభ సభ్యులు వున్నారు; రాజ్య సభలోనూ డజను మంది వున్నారు. వాజ్‌పాయి ప్రభుత్వాన్ని సమర్థించే పార్టీలలో బిజెపి తర్వాత అది పెద్ద పార్టీ తెలుగుదేశం. అయినా మంత్రి పదవులు తీసుకోలేదు. వీరు కాదు అంటే వాజ్‌పాయి పదవి వదలి ఇంటికి వెళ్లి పోవల్సిందే. అటువంటి పరిస్థితులలో తెలుగుదేశం ఎమ్పీలకు కేంద్ర ప్రభుత్వంలో ఎంత విలువ వుంటుందో అర్థం చేసుకోవచ్చు. కాని ఇందరు ఎమ్పీలు ఢిల్లీలో ఏమి చేస్తున్నారో మాత్రం అర్థమే కావడం లేదు. కేంద్ర ప్రభుత్వ అధికారులు, మంత్రులు ఆంధ్రప్రదేశ్ కరవు సమస్యను అంత ఎగతాళిగా తీసుకుని, భిక్షగాళ్లను తరిమినట్లు తరిమి వేస్తుంటే వీరు ఎందుకు మాట్లాడడం లేదన్నది పెద్ద ప్రశ్న. అందరు ఎమ్పీలు కల్సి ఉమ్మడిగా వెళ్లి, మంత్రులను నిలదీస్తే అడిగినంత నిధులు ఇవ్వకుండా తప్పించుకోవడం సాధ్యమౌతుందా?

కాని మన తెలుగు ఎమ్పీలలో ఆ కదలికే లేదు. ఒక్కరు కూడా ప్రజల జీవితాలకు సంబంధించిన ఇంతటి తీవ్ర సమస్యపై స్పందన చూపక పోవడం అన్యాయం. అట్లని ఈ ఎమ్పీలు కేంద్ర అధికారుల దగ్గరకు, మంత్రుల దగ్గరకు వెళ్లనే వెళ్లరనుకోవడం పొరపాటు. నిద్ర లేచిన దగ్గరనుంచి వీరి ప్రదక్షిణాలన్నీ మంత్రుల ఇళ్ల చుట్టే వుంటాయి. అయితే ఆ వెళ్లేది - ప్రజల సమస్యలపై కాదు - స్వంత పనులమీద. గత ఏడాదిన్నర కాలంలో మన ఎమ్పీలు కోటీశ్వరులుగా మారి పోయారు. పార్లమెంట్ పక్షనేత ఎర్రం నాయుడు గురించి అయితే కథలు, కథలుగా వినపడుతుంది. ఆయనకు ఢిల్లీ

కొరవ 6-A పేజీలో

# నెల్లూరు ముచ్చట్లు

## జనార్దనరెడ్డి

రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు, నరసారావుపేట ఎమ్మెల్యే నేదురుమల్లి జనార్ధన రెడ్డి 16తేది నెల్లూరు వస్తారు. ఇందిరా భవన్‌లో జరిగే పార్టీ కార్యకర్తల సమావేశంలో పాల్గొని ఆ రాత్రే హైదరాబాద్ వెళ్తారు.

## అమెరికాలో త్రుటిలో తప్పించుకొన్ననెల్లూరీయుడు

టెర్రరిస్టుల బాంబుదాడులతో అట్టుడికి పోయిన న్యూయార్క్‌లోని వరల్డ్ ట్రేడ్ సెంటర్‌లో సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా పనిచేసే నెల్లూరీయుడు గోసుకొండ శ్రీధర్ త్రుటిలో ప్రమాదం తప్పించుకొన్నారు. దాడికి గురైన వరల్డ్ ట్రేడ్ సెంటర్‌లోని 85వ అంతస్తులో ఆయన పనిచేస్తారు. ట్రేడ్ సెంటర్‌కు పంద కిలోమీటర్ల దూరంలో ఆయన ఇల్లు వుండడంతో నిత్యం ట్రైన్‌లో సెంటర్‌కు వచ్చేవారు. ప్రమాదం జరిగిన రోజు ట్రైన్ రావడానికి 10నిమిషాలు ఆలస్యం కావడంతో ఆయన ప్రమాదం నుండి బయటపడ్డారు. శ్రీధర్ నెల్లూరులో ప్రముఖ తెలుగు లెక్చరర్ గోసుకొండ వెంకట సుబ్బయ్య కుమారుడు.

14తేది మధ్యాహ్నం 12 గంటల వరకు జిల్లా యంత్రాంగానికి అమెరికాలో జరిగిన ప్రమాదాల్లో నెల్లూరీయులెవరూ గాయపడినట్లు ఖచ్చితమైన సమాచార మేదీ రాలేదు. ముందు ముందు కూడా ఇటువంటి సమాచారం రాకూడదని కోరుకొంటున్నాం.

## నెల్లూరు దాహార్తి తీర్చను సోమశిల నీళ్లు!

నెల్లూరు పట్టణంలో మంచినీటి సమస్యను ఎదుర్కొనేందుకు సోమశిల ప్రాజెక్ట్ నుంచి ఒక టిఎంసి నీటిని వద లుతున్నట్లు జిల్లామంత్రి ఆదాల ప్రభాకర రెడ్డి చెప్పారు. కండలేరు జలాశయం నుంచి కూడా 150 క్యూసెక్కుల నీటిని గూడూరు ప్రాంతంలో నీటి సమస్య పరిష్కారానికి విడుదల చేస్తారట. సోమశిలలో ప్రస్తుతం మూడు టిఎంసిల నీళ్లున్నాయి. ఒక్క టిఎంసి నీరు విడుదల చేయడం వల్ల నెల్లూరు పట్టణంలో కొద్దిమేరైనా నీటి సమస్య పరిష్కారమైతే అదే పదివేలు.

## వినియోగం ఎక్కువ కావడంవల్లే విద్యుత్‌కోత

జిల్లాలో విద్యుత్ వినియోగం ఎక్కువ కావడం వల్లే తరచూ అనధికార కోత విధిస్తున్నట్లు తెలుస్తుంది. మంగళ, బుధ, గురువారం మూడు విడతలుగా రెండేసి గంటల చొప్పున కోత ఆరు గంటలపాటు కొనసాగింది. జిల్లా కోటాగా రోజుకు 3.2 మిలియన్ల యూనిట్లు వాడాల్సి వుండగా ఈ మొత్తం 4.3 మిలియన్ యూనిట్లకు పెరగడం వల్ల కోత అనివార్యమైందంటున్నారు విద్యుత్ శాఖాధికార్లు. రైతులు వ్యవసాయం చేసుకొనేందుకు 12 గంటల పాటు విద్యుత్ సరఫరా చేస్తానన్న ప్రభుత్వం ప్రస్తుతం నాలుగు గంటలు మాత్రమే విద్యుత్‌ను ఇస్తుండడం వల్ల రైతులు అల్లాడి పోతున్నారు.

## భానుశ్రీ దండకాలు - గత్యంతరంలేనిపాపాలు!

నెల్లూరు మునిసిపల్ కౌన్సిలర్ నందిమండలం భానుశ్రీ ఎమ్మెల్యే నిధుల క్రింద చేపట్టే పనుల పేరుతో కొందరు వ్యాపారుల నుంచి విరాళాలు సేకరిస్తున్నదని గత వారం మేము వ్రాసిన వార్త పట్ల ఆమె బాధ వ్యక్తం చేసింది. తాను ఎవరి నుంచి డబ్బు దండలేదన్నది ఆమె వివరణ.

ఈ వివరణను మేము నమ్మతించడం లేదు. కాని, మన ఎమ్మెల్యేలు అధిక భాగం తమ నియోజకవర్గ అభివృద్ధి నిధుల కేటాయింపు పర్సన్‌టేజీ దామాషాలో మామూలు అడుగుతున్నది నిజం. మునిసిపాలిటీలో వీధులు చిమ్మడానికి కూడ నిధులు లేవు. రోడ్డు వేయాలన్నా, మరే పని చేపట్టాలన్నా ఎమ్మెల్యే నిధులే మార్గం. వాటిని రాబట్టుకోవడం కోసం వారు కోరిన కోరికలు తీర్చక తప్పదు. ఆ గత్యంతరంలేని పాపాల కోసమే ఆమె ఈ నిధుల దండకం చేసి వుంటుందనే సానుభూతితో ఈ వివరణ ప్రకటిస్తున్నాం. పనులు చేయించుకోవాలంటే వాటికి అనుగుణమైన పద్ధతులు పాటించక తప్పదు కదా.

## రెవిన్యూఉద్యోగుల సమ్మె

తమ సమస్యల సాధన కోసం రెవిన్యూ ఉద్యోగులు చేస్తున్న సమ్మె ఈ రోజు (14తేదితో) నాల్గవ రోజుకు చేరుకుంది. ఉద్యోగుల సమ్మెతో రెవిన్యూ కార్యాలయాల్లో పని స్తంభించి పోయింది. ప్రభుత్వం తమ సమ్మె విషయమై సానుకూలంగా స్పందించకుంటే 15, 16తేదీలో జిల్లాలోని ఎమ్మార్వో కార్యాలయాల తోపాటు, కలెక్టరేట్‌ను ముట్టడిస్తామని జిల్లా ఎన్జీఓల సంఘ నాయకుడు నారపుశెట్టి నారాయణ ప్రకటించారు.

కొరవ 6-B పేజీలో

## ఎమ్మెల్యేలు మొదటిపేజీ కొరవ

అధికార వర్గాలలో మంత్రులకు మించిన పలుకుబడి వుంది. ఫోన్ ఎత్తితే చాలు ఎంతటి పనైనా క్షణంలో జరిగిపోతుం దన్న పేరు వుంది. ఈ పలుకుబడిని ప్రాపకాన్ని, ప్రభావాన్ని తమ అస్మదీయుల పెంచుకోవడానికి, తమ అనుచరుల స్వలాభం చూసి పెట్టడానికి మాత్రమే వాడుతున్నారని ఆరోపణ. నిద్ర లేచింది మొదలు, పొద్దు గ్రుంకే వరకు స్వంత పనులమీద సిఫారసు చీటీలు పట్టుకుని తిరగడంతో తెలుగుదేశం ఎమ్మెల్యేలంటే రాజధాని అధికార వర్గాలకు అలుసై పోయింది. ఆ అలుసు ప్రభావం రాష్ట్ర ప్రభుత్వంపై పడుతున్నది. చంద్రబాబు తన ఎమ్మెల్యేలను అదుపు చేయకుంటే ఢిల్లీ వీధులలో తెలుగు పరువు గంగపాలు కావడం ఖాయం.


Sraddhanjali

**V.K. DHANAKOTI MUDALIAR**

Retd. Head Nurse, A.P. Medical Service

(Foot-Ball Player :: Played for All Madras-Andhra Composite State in 1940's)

Date of Birth : 27.12.1919

Expired on : 03.09.2001



Mrs. NALINI MOHAN (Daughter)

Mrs. SHANTHINI ROOP (Daughter)

Mrs. LAKSHMI SURESH (Daughter)

Mr. V.D. RAJAKOTI (Son) - S.B.I. Nellore Branch

Mr. K. MOHAN KRISHNAN (Paris, France)

Mr. A.J. ROOPKUMAR (I.A. Begumpet Airport, Hyd'bad)

Mr. A.K. SURESH KUMAR (Marredpally, Sec'bad)

Mrs. KAVITHA RAJAKOTI (Daughter-in-law)

GRAND CHILDREN

Late AJAI, ARNAUD and ERIC ANAND (Paris, France)

PRIYANKA and AMIT; SAMANTHA and SUSHMITHA; ANSHUMAN and ABILASH



స్వదేశాగమనము

ఇంగ్లాండు, స్విట్జర్లాండులలో జరిగిన అంతర్జాతీయ డయాబెటిస్ సదస్సులనందు ప్రముఖ వైద్య శాస్త్రవేత్తలతో నూతన ప్రక్రియలపై చర్చించి స్వదేశానికి తిరిగివస్తున్న

డా॥ అనిల్‌కుమార్‌రెడ్డి,

డా॥ శ్రీమతి రజిత గార్లకు

స్వాగతం !

- బంధుమిత్రులు

ANIL DIABETES CENTRE

POGATHOTA, NELLORE.

VAMSI ADS, 3321



జిల్లా వినియోగదారుల ఫోరం, నెల్లూరు

C.D. No. 295/2001

మాకం రేవతి, మైనరు అయినందున గార్డియన్ తండ్రి మాకం రమేష్ - పిటీషనరు

Vs.

M/s. సిటీ ఫైనాన్షియర్స్ రెడ్డి పార్టనర్స్ - రెస్పాండెంట్

నోటీసు

R-1 : లోగా సుధా W/o రమేష్ కుమార్, 5-9-22/97, ఆదర్శనగర్, హైదరాబాదు

R-2 : పత్తి రవీంద్రబాబు, S/o నర్సింహులు శెట్టి, మండపాల వీధి, నెల్లూరు

R-3 : తాంతేటి వెంకటలక్ష్మమ్మ, d/o రాధా కృష్ణయ్య, 5/945, స్టోన్‌హౌస్‌పేట, నెల్లూరు

R-4 : గాదంశెట్టి గోపాల్, S/o సుబ్రహ్మణ్యం, 4/189, నవాబ్ పేట, నెల్లూరు.

పై కేసులో మీకు నోటీసు ఇవ్వడమైనది. వాయిదా 20.9.2001 తేదీకి వున్నది. మీరు ఆ దినం ఉదయం 10.30 గంటలకు ఫోరం వారి ముందు హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకో వలసినది. లేనియెడల కేసు మీ పరోక్షముగా తీర్మానించబడును.

ములిరెడ్డి శ్రీనివాసులు

పిటీషనరు అడ్వొకేటు, నెల్లూరు



ఆక్వారైతు సోదరులకు శుభవార్త!

కోస్తా ఆంధ్రాలో అతిపెద్ద హై-టెక్ ఏసి ఆక్వాల్యాబ్

హిగాషి ఆక్వా ల్యాబ్

* అత్యాధునిక పరికరములు * పూర్తిస్థాయి కంప్యూటరీకరణతో

శుభప్రారంభం : సెప్టెంబర్ 19 బుధవారం (సాయంత్రం 6 గం.లకు)

మిలీనియం పవర్‌స్టేషన్ ఎదురుగా, బైపాస్‌రోడ్డు, నెల్లూరు. ఫోన్ : 340469

బహుముఖ ప్రజ్ఞాశాలి, అలుపెరుగని ప్రజాసేవకుడు, కళాపోషకుడు, దీనజనోద్ధారకుడు, ప్రముఖ పారిశ్రామిక నేత్త "గాయత్రి" ఉపాసకుడు

# కళాబంధు డాక్టర్ తిక్కవరపు సుబ్బరామరెడ్డి జన్మదినోత్సవ ఆహ్వానం

## 17.9.2001 తేది విశాఖపట్నంలో ఆధ్యాత్మిక .... సాంస్కృతిక సేవా కార్యక్రమాలతో అభినందనోత్సవం


* ఉదయం 9 గంటలకు సిరిపురం కాలనీ కళాభారతిలో పుష్పగిరి పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ జగద్గురు శంకరాచార్య విద్యానృసింహ భారతి స్వామి, మంత్రాలయ పీఠాధిపతి శ్రీశ్రీ 1008 సుశమీంద్ర తీర్థ శ్రీ పాదులవారు, శ్రీశ్రీశ్రీ భారతయజ్ఞ పీఠాధిపతి శివభక్తుడు స్వామి, గరివిడిసూర్య పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ సద్గురు కృష్ణయాజి, శ్రీశ్రీ దైవజ్ఞాన శర్మ గార్ల సమక్షంలో ఆధ్యాత్మిక కార్యక్రమాలు.
* సాయంత్రం 5 గంటలకు సిరిపురం, గురజాడ కళాక్షేత్రంలో రాజకీయ, చిత్రరంగం, కళారంగం, సేవారంగాలలో ప్రముఖులచే సుబ్బరామరెడ్డి అభినందనోత్సవ కార్యక్రమాలు రంగ రంగ వైభవంగా జరుగుతాయి.

### అందరూ విచ్చేసి తమ ఆశీస్సులు అందజేయ ప్రార్థన.

ఆశీస్సులతో







### శుభం భూయాత్ ...

అందం - ఆత్మసౌందర్యం -
ఒకేవ్యక్తిలో చోటు చేసుకోవడం 'అరుదు'!
ఆర్థిక సంపద - ఆధ్యాత్మిక సంపద -
ఒకే వ్యక్తిని ఆశ్రయించడం అంతకన్నా 'అరుదు'!
వ్యవహార దక్షత - వ్యాపార దక్షత -
ఒకే వ్యక్తితో చేయికలపడం చాలా 'అరుదు'!
అజాత శత్రుత్వం - అభ్యుదయ కాముకత్వం -
ఒకే వ్యక్తిలో మూర్తీభవించడం మరీ 'అరుదు'!
అకుంఠిత సేవాభావం - అలుపెరుగని త్యాగశీలం -
ఒకే వ్యక్తిని హత్తుకోవడం మరీమరీ 'అరుదు'!
అపూర్వమైన ఇన్ని జంట వరాలను సొంతం
చేసుకున్న
ఆ ధీరోదాత్తుని అసలు పేరు -
టి. సుబ్బరామిరెడ్డి - అయినా -
అమలులో వున్నపేరు కళాబంధు
అఖిల భారతస్థాయిలో అందరికీ తెలిసిన
మరోపేరు ప్రజాబంధు
ఆయన జన్మదినం -
వేలాది ప్రజాహితానికి పర్వదినం!
ఆ మంచి మనిషి నిత్యయవ్వనుడుగా
నిండు నూరేళ్ళు జీవించి
విశ్వమానవ కళ్యాణం కోసం
ఇతోధిక సేవలందించాలని
మనసారా అభిలషిద్దాం మనం -

... డా. యం.యస్. రెడ్డి



సుబ్బరామరెడ్డి గారూ,
17 తేది జరుగు
మీ జన్మదినోత్సవ
శుభాకాంక్షలు
అందుకోండి.

శ్రీమతి సోనియాగాంధీ
లోక్‌సభ ప్రతిపక్షనాయకురాలు

దేశాధినేతలు, రాజకీయ నాయకులతో సుబ్బరామరెడ్డి



చిత్రసీమ ప్రముఖులతో సుబ్బరామరెడ్డి



ప్రజాసేవా రంగంలో సుబ్బరామరెడ్డి



### విశిష్ట అతిధులు

శ్రీ కె. నట్వర్ సింగ్, మాజీ కేంద్ర మంత్రివర్యులు, శ్రీ ప్రియరంజన్ దాస్ మున్షీ, చీఫ్ విప్ మరియు మాజీ కేంద్ర మంత్రివర్యులు, శ్రీ యం. సత్యనారాయణ రావు, అధ్యక్షుడు, ఎ.పి.సి.సి., శ్రీ దల్‌జిత్ సింగ్, సెక్రెటరీ, ఎ.ఐ.సి.సి., శ్రీ జి. వెంకటస్వామి, మాజీ కేంద్రమంత్రివర్యులు, డా. పి. మల్లికార్జున్, మాజీ కేంద్ర మంత్రివర్యులు, డా. యం.యస్. రెడ్డి, సినీ నిర్మాత మరియు ఎ.పి.ఎఫ్.డి.సి. మాజీ ఛైర్మన్, డా. దాసరి నారాయణ రావు, ఎమ్పీ, ఉపాధ్యక్షుడు, ఎ.పి.సి.సి., డా. యం. మోహన్‌బాబు, మజీ ఎమ్పీ మరియు సినీనటుడు, శ్రీమతి జయప్రద, ఎమ్పీ మరియు సినీనటి, శ్రీ శరత్ కుమార్, ఎమ్పీ మరియు సినీనటుడు, శ్రీమతి రాధిక, సినీనటి, డా. రాజశేఖర్, సినీనటుడు, శ్రీమతి జీవిత, సినీనటి, శ్రీ కోడి రామకృష్ణ, సినీదర్శకుడు, శ్రీ బాబుమోహన్, ఎమ్మెల్యే మరియు సినీనటుడు, శ్రీ బ్రహ్మానందం, సినీనటుడు, శ్రీ పి. సుధాకర్ రెడ్డి, రాష్ట్ర యూత్‌కాంగ్రెస్ అధ్యక్షుడు, శ్రీ ఆర్. ప్రభాకరరావు, ఐ.పి.ఎస్., మాజీ డి.జి.పి., రెవ. డా. కె. దేవిడ్‌రాజు, జాతీయ డైరెక్టర్, గోస్పెల్ ఆఫ్ ది అసిరీచెడ్ మినిస్ట్రీస్


### ప్రత్యేక ఆహ్వానితులు

శ్రీ ద్రోణంరాజు సత్యనారాయణ, మాజీ ఎమ్పీ, శ్రీ గుడివాడ గురునాథరావు, మాజీ ఎమ్పీ, శ్రీ సబ్బం హరి, విశాఖ మాజీ మేయర్, శ్రీ పి. సాంబశివరాజు, ఎమ్మెల్యే, శ్రీ కె. సంజీవరావు, మాజీ ఎమ్పీ, శ్రీ కొణతాల రామకృష్ణ, మాజీ ఎమ్పీ, శ్రీ వై. మరియదాస్, మాజీ ఛైర్మన్ ఉడా, శ్రీ బొత్స సత్యనారాయణ, ఎమ్పీ, బొబ్బిలి, శ్రీమతి రజనారమణి, విశాఖ మేయర్, శ్రీమతి వంజాని కాంతమ్మ, విశాఖ జి.ప. ఛైర్మన్, శ్రీమతి బొత్స ఝాన్సీ, విజయనగరం జి.ప. ఛైర్మన్, శ్రీ టి. గురుమూర్తి రెడ్డి, ఛైర్మన్ గాజువాక మునిసిపాలిటీ, శ్రీ బి. సత్యరావు, ఎమ్మెల్యే, శ్రీ కొణతాల జగన్నాథరావు (జగన్), ఛైర్మన్, అనకాపల్లి మునిసిపాలిటీ, శ్రీ పి.ఎల్.ఎన్. పట్నాయక్, సిటీ కాంగ్రెస్ ప్రెసిడెంట్, విశాఖ, శ్రీ ద్రోణంరాజు శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు, విశాఖ డి.సి.సి.

ఆహ్వాన సంఘం : తుర్లపాటి కుటుంబరావు, వంశీరామరాజు, చెరువు ఆంజనేయులు, డి. శంకరరావు

Registered : RN 1156 / 57
No. A.P. / VJA / 52 / 8 / 2000


# ప్రథమ వర్ధంతి



## కీ॥శే॥ శ్రీ జక్కా రంగారెడ్డి

(మరణం 18-09-2000)

మహనీయుని దివ్యస్మృతికి మా బాష్పాంజలి.

జక్కా కామేశ్వరమ్మ (భార్య)

కుమారులు

జక్కా రాధాకృష్ణారెడ్డి - జక్కా కోదండరామిరెడ్డి

జక్కా శ్రీనివాసుల రెడ్డి - జక్కా శివనారాయణ రెడ్డి

మరియు కుటుంబ సభ్యులు

Edited, Printed and Published by N. Dolendra Prasad at Zaminryot Press. Ph: 0861-327354, Offset Printing at Zaminryot Press, Nellore.